నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం 25
మే 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు


## కౌంటింగ్ విధులను అప్రమత్తంగా నిర్వహించాలి



**- ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కౌంటింగ్**
**- 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్**
**- 8.30 ఈవీఎంల ఓట్ల కౌంటింగ్**
**- కౌంటింగ్ అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు గుర్తింపు కార్డులు తప్పనిసరి**
**- రిజర్వు సిబ్బంది కౌంటింగ్ కేంద్రంలోనే ఉండాలి**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్**

నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )భారత ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు విధులను అప్రమత్తంగా నిర్వహించాలని అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుం దని, కౌటింగ్ విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది అందరూ కౌంటింగ్ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని సూచించారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బందికి, ఏజెంట్లకు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా అందించాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్‌కు కేటాయించబడిన రిజర్వు సిబ్బంది అందరూ కౌంటింగ్ కేంద్రంలోనే అందబాటులో ఉండాలన్నారు. కౌంటింగ్ సమయంలో అవసరమైన అన్నిరకాల ఫామ్స్, రబ్బరు స్టాంపు ముద్రలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం అందించిన హ్యాండ్‌బుక్‌ను తప్పనిసరిగా చదివి నిబంధనలను అర్థం చేసుకోవాలని సూచించారు. రౌండ్లవారీగా ఫలితాలను ఫామ్%-%17సి లో పొందుపరిచి కౌంటింగ్ సూపర్‌వైజర్ ద్వారా రిటర్నింగ్ అధికారికి అందించాలని, ఫామ్-17సి జెరాక్స్ కాపీని ఏజెంట్లకు అందజేసి అక్‌నాలెడ్జ్‌మెంటు కాపీని పొందాలని పేర్కొన్నారు. ఎలక్ట్రానికల్ పోస్టల్‌బ్యాలెట్ ఓట్లకు సంబంధించి క్యూఆర్ కోడ్ స్కానింగ్ ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, ఈ విషయంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏద్కెనా సందేహం ఉంటే ముందుగానే నివృత్తి చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు, 8.30 లకు ఈవీఎంల కౌంటింగ్ మొదలుపెట్టాలన్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 14 ఈవిఎం ఓట్ల లెక్కింపు టేబుళ్లతో పాటు రెండు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు టేబుళ్లు, ఒక ఆర్వో టేబుల్ మొత్తం 17 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని కలెక్టర్ చెప్పారు. ఈవీఎంలలో ఏద్కెనా సాంకేతిక సమస్య ఏర్పడితే వెంటనే బెల్ ఇంజనీర్ల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు పూర్తిస్థాయిలో కౌంటింగ్ నిబంధనలపై అవగాహన కలిగి వుండాలని కలెక్టర్ సూచించారు. తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై నుడా వీసీ బాపిరెడ్డి, ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం (ఈటిపిబిఎస్) ఓట్ల లెక్కింపు ప్రక్రియపై నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధికారి సురేష్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు సేదు మాధవన్, వికాస్ మర్మత్, విద్యాధరి, చిన్నఓబులేసు, మలోల, ప్రేమ్‌కుమార్, మధులత, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు (శనివారం) ఏపీపీఎస్సీ పరీక్ష



**-డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆన్లైన్ పద్ధతిలో పరీక్ష**
**- జిల్లాలో 5 కేంద్రాల్లో పరీక్ష**
**- హాజరుకానున్న 1070 మంది అభ్యర్థులు**
**- అభ్యర్థులందరూ ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**
**- హాల్ టికెట్ తో పాటు,ద ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరి**
**- డిఆర్ఓ లవన్న**

నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )జిల్లా వ్యాప్తంగా ఈనెల 25న (శనివారం) జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు డిఆర్ఓ లవన్న తెలిపారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లో ఎస్ ఆర్ శంకరన్ హాలులో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం ఏపీపీఎస్సీ నిర్వహిస్తున్న ఆన్లైన్ పరీక్షపై సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో డిఆర్ఓ లవన్న, ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు జి అశోక్, రామాంజి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 5 పరీక్ష కేంద్రాల్లో ఈనెల 25న (శనివారం) ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఆన్లైన్ పద్ధతిలో పరీక్ష జరుగుతుందని, పరీక్షకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 1070 మంది అభ్యర్థులు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుల పోటీ పరీక్షకు హాజరవుతున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చుకోవాలన్నారు. కావలిలో పిబిఆర్ విశ్వదయ ఇంజనీరింగ్ కాలేజీ, రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో, కోవూరులోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, ముత్తుకూరు రోడ్ లోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, పొట్టెపాలెం సమీపంలోని అయాన్ డిజిటల్ జోన్ పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆన్లైన్ పద్ధతిలో పరీక్ష నిర్వహిస్తున్నందున ఇంటర్నెట్, కంప్యూటర్ సాంకేతిక సమస్యలు లేకుండా ముందుగానే చూసుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని, విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలని, ఏపీపీఎస్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లయజనింగ్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమన్వయ అధికారులు బ్రహ్మయ్య, గోపికృష్ణ, ఇలియాజ్, గయాజ్, ప్రదీప్, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నరు.

## ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ గుబులు.




నెల్లూరు పొలిటికల్ (మేజర్ న్యూస్):పోలింగ్ జరిగి 11 రోజులు అవుతున్నా ఎన్నికల బరిలో ఉన్న ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ గుబులు మళ్లీంది, అభ్యర్థులు ఇంకా అంచనాలు వేసుకుంటూనే ఉన్నారు, ఏ పోలింగ్ బూతులు ఎన్ని ఓట్లు పోలయ్యాయి, మనకు ఎన్ని ఓట్లు వస్తాయి, అవతల పార్టీ అభ్యర్థి కి ఎన్ని ఓట్లు వస్తాయి అనే వివరాలు తెలుసుకుంటూనే ఉన్నారు, అన్నీ వివరాలను లెక్కలేసుకుని ఎంత మెజార్టీతో గెలస్తామో అని అంచనా కొడుతున్నారు, ఏ పోలింగ్ బూత్ లో ఎక్కువ ఓట్లు రావచ్చు , ఏ బూతులో తక్కువ ఓట్లు రావచ్చు, తక్కువ ఓట్లు రావడానికి కారణమేమిటి అని బేరీజు వేసుకుంటున్నారు, అదేవిధంగా క్రాస్ ఓటింగ్ జరిగిందనే సమాచారంపై కొంత అయోమయంలో ఉన్నారు, మొదటిగా పార్లమెంట్ అభ్యర్థికి ఆ తర్వాత అసెంబ్లీ అభ్యర్థికి ఓటు వేయాల్సి ఉంటుంది, ప్రధాన పార్టీలైన టిడిపి,వైసిపి పంపిణీ చేసిన నగదు తీసుకున్న ఓటర్లు మొదట ఒక పార్టీకి ఆ తర్వాత మరో పార్టీకి ఓట్లు వేసినట్లుగా భావిస్తున్నారు, రెండు ఓట్లు ఒకే పార్టీకి వేసిన ఓటర్లు కూడా ఉంటారు, అయితే క్రాస్ ఓటింగ్ జరిగి ఉంటే ఎవరికి లాభం, ఎవరికి నష్టం, నష్టం జరిగి ఉంటే ఎంతవరకు జరిగి ఉంటుందని అంచనాలలో నాయకులు తర్జన బర్జన పడుతున్నారు, కొత్త ఓటర్లు, వృద్ధులు, నిరక్షరాస్యులు ఒకే గుర్తు కాకుండా రెండు గుర్తులు పై ఓట్లు వేసినట్లు నాయకులు చెబుతున్నారు, దీనివలన తమ పార్టీకి ఎంత మేర లాభం కలుగుతుందా లేదా నష్టం వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు, ఓట్లు లెక్కింపు సమయం ఇంకా పది రోజులకు పైగా ఉండటంతో ఇరు పార్టీల అభ్యర్థులకు రకరకాల అనుమానాలు రేకేత్తుతున్నాయి .

## దమ్ముంటే సోమిరెడ్డి తన బ్లడ్ శాంపిల్స్ ఇవ్వాలి : కాకాని డిమాండ్



తోటపల్లి గూడూరు (మేజర్ న్యూస్) టీడిపి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వైసిపి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సవాల్ దమ్ముంటే సోమిరెడ్డి బ్లడ్ శాంపిల్స్ ఇవ్వాలినా పాస్ పోర్ట్ నా దగ్గరే ఉంది. బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీకి తనకి ఎటువంటి సంబంధం లేదని అక్కడ నా పాస్ పోర్టు దొరికిందని,నా కార్ దొరికిందని తనమీద ఆరోపణలు చేసే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తాను విసిరే సవాల్ కు ఒప్పుకోవాలని తాను బ్లడ్ శాంపిల్స్ ఇచ్చేదానికి సిద్ధమని, సోమిరెడ్డి బ్లడ్ శాంపిల్స్ ఇచ్చేందుకు సిద్ధమా అని లేకుంటే దేవుడి గుడిలో ప్రమాణం చేసేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని సోమిరెడ్డి దానికి సిద్ధమా అని కాకాని గోవర్ధన్ రెడ్డి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి సవాల్ విసిరారు....

నెల్లూరులోని వైఎస్ఆర్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో తన పాస్ పోర్టు ఉందని,తన ప్రమేయం ఉందని తన మీద బురదజల్లే ప్రయత్నంను సోమిరెడ్డి చేస్తున్నారన్నారు. తనకు రేవ్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని రేవ్ పార్టీ పై అక్కడ పోలీసులు చేసిన విచారణలో ఎక్కడా తనకు గాని తనకు సంబంధించిన వారు ఎవరు కూడా లేరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తాను ఇద్దరం బ్లడ్ శాంపిల్స్ పరీక్షకు పంపుదాం అని లేకుంటే దేవుడి దగ్గర ప్రమాణం చేద్దాం అని సోమిరెడ్డికి కాకాని గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు సోమిరెడ్డికి దమ్ముంటే తన సవాల్ కు ఒప్పుకుని ముందుకు రావాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మూడోసారి కూడా సర్వేపల్లి లో ఓడిపోతున్నారని ఆ బాధలోనే తన పై విమర్శలు చేస్తున్నారనీ సోమిరెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు.తన పాస్ పోర్ట్ తన వద్ద ఉందని ఆయన మీడియాకు చూపించారు. ఇకనైనా ఇటువంటి చౌకబారు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

# కరెంట్ అఫైర్స్

## జాతీయం

- రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో అందరూ మహిళలే ఉన్న పటాలం పాల్గొంది. ఈ తొలి ఆల్-విమెన్ కాంటింజెంట్‌కు కంటి వైద్యురాలు, మేజర్ శ్రీష్ఠి ఖుల్లర్ నేతృత్వం వహించనున్నారు.
- సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, నటులు మిథున్ చక్రవర్తి, విజయకాంత్, చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని పద్మ భూషణ్ వరించింది.
- 'ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన'ను ప్రారంభిస్తున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. కోటి ఇళ్లపైన రూఫ్‌టాప్ సోలార్‌ను అమర్చాలనేది దీని లక్ష్యం. ఈ నిర్ణయం వల్ల పేద, మధ్య తరగతి ప్రజల కరెంటు బిల్లుల ఖర్చు తగ్గడమే కాకుండా, భారత దేశం ఇంధన రంగంలో స్వయం సమృద్ధం అవుతుంది.
- అస్సాం లోని కాజిరంగా నేషనల్ పార్క్ లో అరుదైన గోల్డెన్ టైగర్ (బంగారు వర్ణపు పులి) కనిపించింది.
- భారత రిపబ్లిక్ డే వేడుకలలో కర్తవ్యపథ్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్యాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో ఈ బగ్గీని వినియోగించారు.
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదులో పురాతన హిందూ దేవాలయం స్థానంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చింది.
- 18వ లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 96 కోట్ల మందికి పైగా పౌరులు ఓటేసేందుకు అర్హులుగా ఉన్నారు. వీరిలో 47 కోట్ల మంది మహిళలు, 18 లక్షల మంది దివ్యాంగులు. ఉన్నారని, మొత్తం ఓటర్లలో 1.73 కోట్ల మందికి పైగా 18-19 ఏండ్ల వయస్కుల వారేనని ఎన్నికల సంఘం పేర్కొన్నది.
- బిహార్‌లో జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్ బంధన్‌కు గుడ్‌బై చెప్పిన నితీశ్‌కుమార్ మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.
- మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలపటంతో ఉద్యమ కారుడు మనోజ్ జరాంగే నిరసన దీక్షను విరమించారు.
- ప్రతి పదిలక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశం లోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక తొలి స్థానంలో ఉన్నది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరాబాద్ 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో, రంగారెడ్డి(349) ఆరో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ గురువారం విడుదల చేసిన ఆలిండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్-ఏఐఎస్‌హెచ్ఈ (2021-22)నివేదిక వెల్లడించింది.
- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ప్రముఖ సినీనటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించగా.. అందులో 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. తెలంగాణకు చెందిన ఐదుగురు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి పద్మశ్రీ అవార్డులకు ఎంపికయ్యారు.
- టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బౌలర్‌గా నెంబర్‌వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మధ్యంతర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల కోసం మాత్రమే తాత్కాలిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నామని, జూలైలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతామని చెప్పారు.
- ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని అన్నారు. 2014కు ముందు భారత్‌లో 12 కోట్ల కార్లు విక్రయిస్తే, 2014 నుంచి 21 కోట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయని వివరించారు.
- మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన రాజీనామా చేశారు. జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ జార్ఖండ్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా, పది రోజుల్లోగా అసెంబ్లీ బలం నిరూపించుకోవాలని ఆయననుగవర్నర్ ఆదేశించారు.
- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. పెదవు, నోరు, ఊపిరితిత్తులు క్యాన్సర్ కేసులు ఎక్కువ శాతం పురుషుల్లో ఉన్నాయి. నోటిక్యాన్సర్స్ 15.6 శాతం, శ్వాసకోశ క్యాన్సర్ 8.5 శాతం కేసులు ఉన్నాయి. ఇక మహిళల్లో రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నాయి.
- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు పూజలు 31 ఏళ్ల తర్వాత పునఃప్రారంభమయ్యాయి.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్లు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.
- వాహనాల నంబరు పెట్టకు సంబంధించి తెలంగాణ స్టేట్ (టీఎస్)గా ఉన్న పేరును తెలంగాణ (టీజీ)గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా నిలవడానికి సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్' ఉపయోగపడుతుందని రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో తయారుచేసిన ఈ నౌకను విశాఖపట్నం నేవల్ డాక్ యార్డులో 'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి అని అర్థం. పోర్టులు, హార్బర్లు, తీరప్రాంతాలు, లోతైన సముద్రాల గుండా నౌకలు ప్రయాణించడానికి అనువైన, సురక్షితమైన మార్గాలను సూచించడం దీని విధి. సముద్రం కిందన ఉండే కొత్త అంశాలను హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా వెలుగులోకి తీసుకువస్తుంది. నౌకలు ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా అడ్డంకులు ఉన్నట్లయితే అప్రమత్తం చేస్తుంది. శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు
- ఇంగ్లండ్‌తో విశాఖపట్నంలో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీ చేశాడు. చిన్నవయసు లోనే డబుల్ సెంచరీ (22 ఏండ్లకే) బాదిన మూడో భారతక్రికెటర్‌గా యశస్వీ రికార్డు సృష్టించాడు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విశ్వ విజేతలుగా నిలిచింది.
- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.




- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- 'భారత్ రైస్' బ్రాండ్ పేరుతో బియ్యం అమ్మకాల్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. సబ్సిడీ రేటులో కిలో రూ.29 ధరకు ఈ బియ్యం విక్రయిస్తారు.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తు శాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- జార్ఖండ్ అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో సీఎం చంపయీ సోరేన్ నేతృత్వంలోని జేఎంఎం కూటమి ప్రభుత్వం నెగ్గింది.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని



అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజేపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు) స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.
- మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో ప్రపంచంలోనే అతిచిన్నదైన అడవిపిల్లి సంచరిస్తున్నదని గుర్తించారు.
- భారత న్యాయవ్యవస్థలో భీష్మ పితామహుడిగా పేరు గడించిన ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్ నారీమన్ (95) కన్నుమూశారు.
- జమ్ములో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింకుపై నిర్మించిన దేశంలోనే అత్యంత పొడవైన రైలు సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.
- జైన మతానికి చెందిన ప్రఖ్యాత ధర్మకర్త జైన మత 108వ గురువు, నగ్న ముని ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ తుదిశ్వాస విడిచారు.
- మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర సీఎంగా, 2002 నుంచి 2004 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు.
- దేవాలయాలపై పన్ను విధించే బిల్లును కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. దీని ప్రకారం రూ. కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలు తమ ఆదాయంలో పది శాతం ప్రభుత్వానికి చెల్లించాలి.
- మైతీ వర్గీయులను ఎస్టీల జాబితాలో చేరుస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వును మణిపూర్ హైకోర్టు రద్దు చేసింది.
- ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం ఇటీవల రద్దు చేసింది. వాటి స్థానంలో కూడా కొత్త బిల్లులను రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఆ మూడు బిల్లులో పార్లమెంట్‌లో పాసయ్యాయి. జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలవుతాయి.
- శరద్ పవార్ తన వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తుగా 'బూర ఊదుతున్న మనిషి'ని ఎంచుకున్నారు. శరద్ చంద్ర పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని ఆయన సోదరుడి కుమారుడు అజిత్‌పవార్ చీల్చాడు. న్యాయస్థానం చివరకు అజిత్ పవార్ వర్గానిదే అసలైన ఎన్సీపీగా నిర్ధారించింది. దాంతో ఎన్సీపీ పాత గుర్తు అయిన గోడ గడియారం అజిత్ పవార్ వర్గానికి సొంతమైంది.
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారకలో అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు' ను ప్రారంభించారు. ద్వారకాధీశ్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. నీట మునిగిన పౌరాణిక ప్రాశస్త్య నగరం ద్వారకను సందర్శించారు.
- తెలంగాణలో మేడారం మహాజాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం.

# కోవూరు నియోజకవర్గం

## మన సేవా సంస్థ ద్వారా 125వ నేత్రదానం.



**విడవలూరు మేజర్ న్యూస్.** విడవలూరు కు చెందిన మన సేవా సంస్థ ద్వారా శుక్రవారం 125వ నేత్రదానాన్ని చేసినట్లు సమస్త నిర్వాహకులు దేవెళ్ళ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని దంపూరు గ్రామానికి చెందిన సర్పంచ్ సురేందర్ రెడ్డి అత్త పోశింరెడ్డి సరోజనమ్మ (70)ఆనారోగ్యంతో మృతి చెందాగా ఆమె నేత్రాలను ఆమె కుటుంబ సభ్యులు మన సేవాసంస్థ సహకారం తో నెల్లూరు మోహన్ ఐ హాస్పిటల్ కి దానం చేసినట్లు తెలిపారు ఇప్పటికీ తమ సంస్థ ద్వారా ఇది 125వ నేత్రదానమని ఆయన తెలిపారు. సరోజినమ్మ నేత్రాలను ఐ టెక్నీషియన్ వేణు, నాగేశ్వరరావు లు సేకరించినారు.

## ప్రసన్న విజయం ఖాయం.



**విడవలూరు మేజర్ న్యూస్.** కోవూరు ఎమ్మెల్యేగా ఉన్న నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఈనెల 13వ తేదీ జరిగిన ఎన్నికల్లో విజయం సాధించబోతున్నారని జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాలలో తర్వాత కోవూరులో వైసీపీ జెండా మరోసారి ఎగురుతుందని మత్స్యకార సొసైటీ డైరెక్టర్ బుచ్చం గారి తిరుపతి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో మహిళలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారందరూ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు సిద్ధమయ్యారని ఇందులో భాగంగానే కోవూరు వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని గెలిపించుకున్నందుకు అందరు కలిసికట్టుగా ఏకమయ్యారని తెలిపారు జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాలు కోవూరు నుంచి ఏడవ సారి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి విజయం సాధించడం ఖరారు అయిపోయిందని తెలిపారు ఈ ఎన్నికల్లో డబ్బు పని చేయలేదని కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే పని చేశాయని ఇది జూన్ 4వ తేదీన నిదర్శనం అవుతుందని తెలిపారు.

# కమ్మటి కథ చెబుతా వింటారా



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:**-పిల్లలు కథలు వినటం, చదవడం, చెప్పడం ద్వారా పదసంపద, పరిపూర్ణ వ్యక్తిత్వం, ప్రకృతిపై మమకారం ఏర్పడతాయని గ్రంధాలయ అధికారిణి కే.మంజులత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంధాలయంలో శుక్రవారం వేసవి శిక్షణ శిబిరంలో "కథలు - పిల్లలపై ప్రభావం" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మమ్మ,నాన్నమ్మ, తాతయ్య కథలు వినడం ద్వారా ఆరోగ్యకర సమాజం ఒకప్పుడు ఉండేదని, నేటి ఆధునిక ప్రపంచంలో కథలు చెప్పేవారే కరువయ్యారని పేర్కొన్నారు. సెలవు దినాలలో పిల్లలకు ప్రతిరోజు తల్లిదండ్రులు కథలు చెప్పటం, చదివించడం అలవాటు చేయాలన్నారు. కథల ద్వారా పిల్లలలో గ్రహణ శక్తి, జ్ఞాపకశక్తి, భావవ్యక్తీకరణ అంశాలలో ముందుంటారని తెలిపారు. ప్రతి ఇంట్లో కథల పుస్తకాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. పిల్లల పుట్టినరోజు వేడుకలకు బహుమతిగా కథల పుస్తకాలు ఇవ్వడం వలన వ్యక్తిత్వ వికాసం,విజ్ఞానం, వివేకం అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, గ్రంథ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరికీ ఇళ్ళంటారు... గిరిజనులను పట్టించుకోరు...





### -దేపూరు, పమిడిపాడు అశ్వనీపురం గిరిజనుల ఆవేదనం

### -నిధులు రాక... నిర్మాణాలు సాగక...

### -గుడిసెలకే పరిమితం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అందరికీ పక్కాగృహాలు... అడిగినవారికి కాదనం.... ఎస్సీ,ఎస్టీలకు ప్రాధాన్యం.... సకాలంలో బిల్లుల చెల్లింపు.... అందరి స్వంతింటికల సాకారం చేస్తాం...... ఇవీ ప్రభుత్వం రంకెలేసి చెబుతున్న ప్రజాసంగాలు, హామీలు. కానీ ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో చూస్తుంటే గిరిజనులు పక్కాగృహాలు మంజూరుకాక, గతంలో నిర్మాణాలు ప్రారంభించినా బిల్లులు చెల్లించక ఆ గిరిజనులు తాటాకు పూరిగుడిసెల్లో నివాసాలుంటూ వర్షాలకు ఇబ్బందిపడుతూ. విషసర్పాల భయంతో కాలంగడుపుతూ ఆవేదనతో కన్పిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు హామీలు గుప్పిస్తుంటారు. ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. ముఖ్యమంత్రి గంభీరస్వరంతో అందరికీ ఇళ్ళు ఇవిగోఅవిగో అని చెబుతుంటారు. కానీ ఆచరణలో మాత్రం దయనీయంగా ఉంది. ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అశ్వనీపురం సమీపంలోని పొలాల మధ్య జీవనం సాగిస్తున్న గిరిజనులు పలువురు దశాబ్ధకాలంగా పక్కాగృహాలకు నోచుకోవడం లేదు. గతంలో పొలాల మధ్య తాటాకు పూరిగుడిసెలు నిర్మించుకున్న ఆ గిరిజనుల్లో 12మందికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరుచేయగా నిర్మించుకున్నారు. మిగతా 15మందికి పదేళ్ళ క్రితం పక్కాగృహాలు మంజూరుకాగా ఆగిరిజనులు ఉన్న ఇళ్ళను తొలగించి పక్కాగృహాల నిర్మాణాలు ప్రారంభించి ఆప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసాలుండసాగారు. తీరా చూస్తే వారికి బిల్లులు మంజూరుకాలేదు. దాంతో ఇళ్ళ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇక ఆ విషయం గురించి ఎందరికి మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోనందున వారికి స్వంతంగా ఇళ్ళు నిర్మించుకునే స్థోమత లేక కూలీనాలీ పనులద్వారా జీవనం సాగిస్తూ తాటాకుపూరి గుడిసెల నివాసాలకే పరిమితమయ్యారు. గిరిజనులకు ఎన్నెన్నో పథకాలు అంటున్న ప్రభుత్వాలు వారు అనాదిగా రహదారులు, సైడుకాలువలు ,తాగునీటి వసతిలేకుండా నానా అవస్థలు పడుతుండగా ఏడాదిన్నర క్రితం సిమెంటురోడ్లు నిర్మించారు. తాగునీరు అందిస్తున్నారు. సైడుకాలువలు మాత్రం నిర్మించలేదు. కాగా రెండు కుటుంబాల వారు పక్కాగృహనిర్మాణ పనులు నిలిచిపోగా ప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటుండగా రెండేళ్ళ క్రితం ఆగుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికసాయం అందించకపోగా కనీసం వారికైనా పక్కాగృహాలు మంజూరుచేయలేదని వారు ఆవేదనతో తెలిపారు. పదేపదే ఏళ్ళతరబడి విలేకరులకు విన్నవించినా, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు మొరపెట్టుకుంటున్నా ఏమాత్రం ఫలితం లేకపోతుందని వారు తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239గృహాలు పూర్తికాగా 3815గృహాలు వివిధ దశల్లో ఉండేవి. 9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిధ కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజనకాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేకున్నామని వారు చెబుతుంటారు.

పమిడిపాడు గిరిజనుల ఆక్రందన

ఆత్మకూరు మండలం పమిడిపాడు వద్ద తాటాకు గుడిసెల నివాసాలకే పరిమితమైన గిరిజనులు(యానాదులు) రెంటికీచెడ్డరేవళ్లుగా మారామని తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. శుక్రవారం ఆ గిరిజనుల గుడిసెలవద్ద మేజర్‌న్యూస్ ప్రతినిధి పరిశీలించి అక్కడి మహిళలను పలకరిస్తే వారి గోడు అత్యంత దయనీయంగా ఉంది. ఏళ్ళు గడిచిపోతున్నా, ఎందరివద్ద వాపోతున్నా ఏమాత్రం ఫలితం లేకపోయిందని, తాము పక్కాగృహాల వాసానికి నోచుకోలేదని, తాటాకు గుడిసెలకే పరిమితమై ఉన్నామని, ఏళ్ళు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో మాత్రం వచ్చి నాయకులు హామీలిస్తుంటారని ఆ గిరిజన మహిళలు విలపిస్తూ గోడు విన్పించారు. అనాదిగా పమిడిపాడు గ్రామం వెలుపల ఆత్మకూరు-వింజమూరు మార్గంలో రోడ్డు అంచున ఎగుడుదిగుడు వంకలప్రక్కన తాటాకు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తూ కూలీనాలీపనులతో జీవనం సాగిస్తుండేవారు. వారంతా తాటాకుగుడిసెల వాసాలకే పరిమితమా అని పదేపదే మేజర్‌న్యూస్ ప్రచురించి అధికారుల దృష్టికి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. అయితే వారు నివాసాలుండే ప్రాంతం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోనిదని, అక్కడ పేదలకు గృహనిర్మాణాలకు లేఅవుట్ల ఏర్పాటు చేశారు. ఏడాదిక్రితం ఆ గిరిజనులకు కూడా స్థలాలు ఇస్తామని, ఇళ్ళు నిర్మిస్తామని, అందరికీ ఒకే చోట స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఆగుడిసెలను తరలించాలని అధికారులు సూచించారు. తామంతా ఒక అంచున గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసాలుంటున్నామని, తమకు లేఅవుట్‌లో ఒక్కచోట కాకుండా అక్కడక్కడా స్థలాలు ఇచ్చారని, ఇళ్ళు తమనే నిర్మించుకోమంటూ మంజూరు చేశారని, తాము నిరుపేదలమైనందున ముందుగా వ్యయం చేసే పరిస్థితి లేక మౌనందాల్చామని పేర్కొన్నారు.

**దేపూరులో గిరిజనావేదనం**

ఆత్మకూరు మండలం దేపూరు గ్రామ శివార్లలో ఉన్న గిరిజనకాలనీలో వారిని పలకరిస్తే గతంలో పక్కాగృహాలు నిర్మాణం ప్రారంభించినా ఒక్క పైసా కూడా బిల్లులు చెల్లించనందున పనులు నిలిచిపోయి ఐదేళ్ళుగా గోడలు దర్శనమిస్తుండగా తాము తాటాకు గుడిసెలకు పరిమితమయ్యామని, మరో 15మందికి పక్కాగృహాలు అవసరం కాగా అధికారులు తమ పేర్లు పమోదు చేసుకుంటున్నారేతప్ప ఏళ్ళ తరబడి మంజూరు కావడం లేదని, అందువలన నిరుపేద గిరజనులమైన తాము తాటాకు గెడిసెల్లో బిక్కుబిక్కుమంటూ నివాసాలుంటున్నామని, తమ గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు అత్యంత ఆవేదనతో చెబుతున్నారు. మరి జిల్లా అధికారులైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# వైభవంగా శ్రీ బాల చౌడేశ్వరి ఉత్సవాలు

## ఆత్మకూరు నియోజకవర్గం

## అమ్మవారి గ్రామోత్సవం

## ప్రభల విన్యాసాలు









**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ని శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవాల్లో భాగంగా. బాణాసంచా పేలుళ్లు నవరంగి మేళాలు డప్పు వాయిద్యాలు తొగట వీర క్షత్రియుల కత్తి స్వాములు ప్రభల విన్యాసాలు నృత్యాలుతో శ్రీ బాలా చౌడేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది .ఏ ఎస్ పేట మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవ కార్యక్రమం గురు శుక్రవారాల్లో వైభవంగా నిర్వహించారు .గురువారం రాత్రినుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు వైభవంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించామని తొగట వీర క్షత్రియులు తెలిపారు. మూడేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇప్పటివరకు ఆలయ నిర్మాణం తర్వాత రెండు సార్లు నిర్వహించామని ఇది మూడవసారి నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున జ్యోతులు విన్యాసాలు, ప్రత్యేక తొగట వీర క్షత్రియుల విన్యాసాలు, నిర్వహించారు. స్థానిక అమ్మవారి ఆలయం నుంచి ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. వేలాదిమంది చేనేత కార్మికులు వారి బంధువులు స్నేహితులుతో ఏఎస్పేట జనంతో కిక్కిరిసింది.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దూరప్రాంత బంధువుల సైతం తరలివచ్చారు. ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో డెకరేషన్ చేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో విద్యుత్తు లైటింగ్ ఏర్పాటు చేశారు. బంధువులకు స్నేహితులకు ప్రత్యేకంగా భోజనం ఏర్పాటు చేశారు

## డిగ్రీప్రవేశాల షెడ్యూల్ విడుదల చేయాలి -ఏబివిపి అశోక్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** డిగ్రీప్రవేశాలకు షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని ఏబివిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో డిగ్రీకోర్సుల ప్రవేశానికి ఉన్నత విద్యామండలి చర్యలు తీసుకొనకుండా తీవ్ర జాప్యం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంటర్ పరిక్షాఫలితాలు విడుదలై 40రోజులవుతున్నా డిగ్రీప్రవేశాల విషయమై ఉన్నత విద్యామండలి అత్యంత తాస్కారం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్లపై స్పష్టత ఇవ్వలేదని, పేర్కొన్నారు. రెండు,మూడు సంవత్సరాలుగా డిగ్రీ ప్రవేశాల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి వెంటనే షెడ్యూల్ విడుదల చేయాలని అశోక్‌రెడ్డి కోరారు. ఉన్నత విద్యామండలి ఈవిషయమై తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమత్‌జయంతి ఉత్సవాలు







**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని బైపాస్‌రోడ్డు(హనుమాన్‌జంక్షన్) వద్ద వెలసియున్న శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం, ఆలయం వద్ద జూన్1వతేదీన శ్రీ హనుమత్ జయంతి ఉత్సవవేడుకలను ఘనంగా నిర్వహించేలా ఆలయ నిర్వాహణాధర్మకర్త ఏటూరు సుధాకర్‌రెడ్డి స్వామి ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు గావిస్తున్నారు. దశాబ్దం క్రితం ఇక్కడ దాదాపు 60అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుచేయడంతోపాటు ఆలయం కూడా నిర్మించగా నిత్యం భక్తులు అధికంగా , మంగళవారంనాడు అత్యధికంగా పాల్గొంటూ అశేషభక్తజనాధరణ పొందుతున్న ఈఆలయం దశాబ్దకాలంగా దినదినప్రవర్ధమానమవుతోంది. ఈఆలయం వద్ద 60అడుగుల విగ్రహం, ఆలయంలో స్వామి,అమ్మవార్ల విగ్రహాలు, స్వామివారి వాహనమైన ఒంటె ఉండగా నిత్యపూజాదికార్యక్రమాలను సుధాకర్‌రెడ్డిస్వామి ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణమూర్తిస్వామి నిర్వహిస్తుంటారు. విశేషాదరణ కలిగిన ఈ ఆలయంలో ప్రతిఏటా అత్యంత ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈదపాకూడా .ఊన్1వతేదీ ఉదయం 5నుండి5.45గంటలవరకు పంచామృతాభిషేకం, 6నుండి7గంటలవరకు సహస్రనామపూర్వక ఆకుపూజ, 7నుండి8గంటలవరకు హనుమన్‌చాలీసాపారాయణం, 8గంటలనుండి 9గంటలవరకు ఆత్మకూరు పట్టణంలోని పంటవీధినుండి పవనముడిదారుల శోభాయాత్ర, 10నుండి12గంటలవరకు శ్రీ అభయాంజనేయస్వామి సమేత సుర్చలాదేవిల కళ్యాణమహోత్సవం, 12గంటలనుండి రాత్రి 11గంటలవరకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, సాయంత్రం 5.30నుండి 6.30గంటలవరకు 60అడుగుల అభయాంజనేయస్వామివారికి పాలాభిషేకం, 6.30నుండి 7.30గంటలవరకు అభయాంజనేయస్వామివారికి ఆకుపూజ,8గంటలకు చిన్నారులచే భరతనాట్యం, రాత్రి 10గంటలనుండి గుండాలపెంచలరెడ్డి బృందంచే పండరిభజనలు , తెల్లవారుఝామున బాణాసంచాకాల్చడం, అగ్నిగుండప్రవేశం,పదచలనం కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.కమాల్లో భక్తులు విరివిగా పాల్గొని యజ్ఞ కార్యక్రమాలను తిలకించి స్వామివారి తీర్ధప్రసాదాలు స్వీకరించాలని సుధాకర్‌రెడ్డి స్వామి కోరారు. అభయాంజనేయస్వామి భక్తబృందం ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

### సాగరంలో జూన్ 1న సర్వసభ్య సమావేశం

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూన్ 1వ తేదీన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో తాజ్ మఫ్రూర్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సంపూర్ణమ్మ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నియమావళికి లోబడి సమావేశంలో పలు అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష జరుగుతుందని అన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

### పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు



**చేజర్ల, మేజర్ న్యూస్** మండల కేంద్రం చేజర్ల ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరానికి గాను విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షల నిర్వహించారు. మొదటి రోజు తెలుగు పరీక్షకు విద్యార్థులు హాజరయ్యారు పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర సప్లమెంటరీ పరీక్షలు జరిగాయి. తెలుగు పరీక్షకు గాను ప్రథమ సంవత్సరంలో సప్లమెంటరీ పరీక్షలు రాసేందుకు 14 మంది విద్యార్థులకు గాను 13 మంది హాజరయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరానికి 6 మంది విద్యార్థులకు గాను 6 మంది హాజరైనట్లు ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గారావు తెలిపారు.

### ఉక్కపోత..

### విద్యుత్‌కోత...బిల్లులమోత...

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో, పట్టణంలో గ్రీష్మతాపం ఏమాత్రం తగ్గడం లేదు. గత 3నెలలుగా భరించలేని విధంగా ఎండలు కాస్తున్నాయి. ఈనెల ఆరంభంలో 49డిగ్రీల ఎండవేడిమి నమోదైంది. మేనెల పూర్తికావస్తుండగా ఇతర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా, తుఫాల్ హెచ్చరికలున్నా ఆత్మకూరు ప్రాంతంలో మాత్రం గ్రీష్మతాపం ఏమాత్రం తగ్గడం లేదు. ఉదయం 8గంటలనుండే ఎండలు మండుతూ సాయంత్రం 6గంటలైనా ఏమాత్రం తగ్గడం లేదు. భరించలేని ఉక్కపోతతో జనాలు సతమతమవుతున్నారు. తరచూ విద్యుత్‌కోతలు కూడా వేధిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఈ ఎండలవేమిడి ,ఉక్కపోత భరించలేక జనాలు ఇళ్ళలో ఫ్యాన్లు, ఏసిలు, కూలర్లు అధికంగా వినియోగిస్తున్నారు. దాంతో విద్యుత్‌బిల్లుల మోత మోగుతోంది. నెలరోజులపాటు ఎన్నికల సమయం కావడంతో ప్రచారాలకు అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు భరించలేని ఎండల్లో తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. అవసరాలకోసం జనాలు వీధుల్లో ఆ తీవ్ర ఎండల్లోనే తిరగడం ,వడదెబ్బకు గురవడం, హాస్పిటల్స్‌లో చికిత్స పొందడం సాగుతోంది. చిన్నారులను హాస్పిటల్స్‌కు తీసుకెళ్ళాలన్నా గొడుగు, దుస్తులు కప్పుకొని వెళుతూ ఆందోళనకు గురవుతున్నారు. మరి ఈ ఎండలు ఎప్పటికి తగ్గుతాయో అని, కనీసం తుఫాన్‌ప్రభావంతోనైనా వర్షం కురిసి వాతావరణం చల్లబడితే బాగుండుననే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ ఉక్కపోతతో సతమతమవుతున్న జనాలకు కనీసం విద్యుత్‌కోతలైనా లేకుండా చూడాలని కూడా కోరుతున్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## సమాజంలోనీ పేదరికంను నిర్మూలించాలి

.....సామాజికవేత్త మాలకొండ రెడ్డి.



**వింజమూరు మేజర్ న్యూస్** సమాజంలో పీడనలేని అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రజాస్వామిక వాదులు, పౌర సంస్థలు కృషి చేయాలని ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు మరియు స్వాతంత్ర సమరయోధులు కలలు కన్నా నవ సమాజ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు అధికారులు స్వచ్ఛంద సంస్థలు ప్రజలను చైతన్యపరిచి ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడానికి నిరంతరం కృషి చేయాలని కోరినారు. భారతదేశంలో ఎంతోమంది సంఘసంస్కర్తలు సామాజిక రుగ్మతులపై పోరాడి ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపూర్ణం కావడానికి కృషి చేసినారని తెలిపినారు. నేడు అదే స్ఫూర్తితో భారత రత్న బిఆర్ అంబేద్కర్,మహాత్మా గాంధీ, లోక్ నాయక్, జయప్రకాష్ నారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, లాంటి ఎందరో మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని అవినీతికి తావులేని స్వచ్ఛమైన పరిపాలన అందించే విధంగా వ్యవస్థను నిర్మించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు నిరంతర్గం సమాజాన్ని మేల్కొల్పాలని కోరినారు.

## గిరిలో వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజన్నదే గెలుపు



**ఉదయగిరి మేజర్ న్యూస్** త్వరలో వెల్లడి కానున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉదయగిరి కోట పై వైసీపీ జెండా రెపరెపలాడుతుందని ఉదయగిరి జడ్పీటీసీ మోడీ రామాంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. దు త్తులూరులోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలపై ఇరువురు మధ్యచర్చలు కొనసాగాయి. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో వైసీపీకి అత్యధిక మెజార్టీ వస్తుందనితెలిపారు. గత 40 సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబం రాజకీయ ప్రస్థానం చేస్తుందని మేకపాటికి సాటి మరెవరూ లేరన్నారు. యువ నేత అభినవ్ రెడ్డి గతంలో వ్యాపార రిత్యా ఇతర రాష్ట్రాలలో  కొనసాగిన, ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో మెట్ట ప్రాంతానికి వచ్చి  తన తండ్రి తరపున కఠోర శ్రమపడ్డారని, మెట్ట ప్రాంత ప్రజలకు అనేక వరాలు కురిపించాడని, దీంతో నాయకులు, కార్యకర్తల్లో కూడా మనోధైర్యం,ఉత్సాహం కలిగి పార్టీ విజయానికి ముందుకు సాగించడం జరిగిందన్నారు. రెండవసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణం శ్రీకారం చేస్తారని, అదేవిధంగా గిరి కోటలో రాజన్న విజయం తధ్యమని   ధీమా వ్యక్తం చేశారు.

# భూసార సంరక్షణ పై రైతులకు అవగాహన



**వింజమూరు మేజర్ న్యూస్**భూసార సంరక్షణ పై వింజమూరు రెండు సచివాలయ పరిధిలో గల రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు నెల్లూరు డి ఆర్ కేంద్ర ఏ డి ఏ మారుతి దేవి ఏవో శైలజ కుమారి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త అనూష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మారుతి దేవి మాట్లాడుతూ రైతులు విరివిగా రసాయనక ఎరువులు వాడే తన భూములను నిసారం చేసుకోవద్దని తెలిపారు భూసంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు మనిషిలో ఏ విధంగా కాల్ కాల్షియం లోపం కలిగినట్లయితే ఎలాంటి అనారోగ్యం కలుగుతుందో అదే విధంగా భూమిలో కూడా కాల్షియం ఫాస్పేట్ నత్రజని తదితర ఎరువుల ప్రాధాన్యత తగ్గినట్లయితే భూమి నిస్సారమవుతుందని పంటను సరిగా పండవున్నారు భూమిని వీలైనంతవరకు సార్వంతంగా ఉంచుకోవాలని దానికి మట్టి నమూనా పరీక్షలు చేయించుకుని భూమిలో తగ్గిన పోషక పదార్థాలను వాడి భూమిని సారవంతం చేసుకోవాలన్నారు అదేవిధంగా డీ ఆర్ సి ఏవో శైలజ కుమారి మాట్లాడుతూ భూమిని మట్టి నమూనాలు సేకరణ అయం జరిగిన తర్వాత భూమిలో ఉన్న పోషకాలు అనుసరించి ఎరువులు వాడకం జరపాలన్నారు రసాయనక ఎరువులు అధికంగా వాడినట్లయితే భూమి త్వరగా నిస్సారమవుతుందన్నారు రసాయని ఎరువులు వాడుకొని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడి భూమిని శక్తివంతంగా చేసుకోవచ్చన్నారు పచ్చిరొట్ట ఎరువులు జీలుగపిల్లి పెసర తదితర పచ్చిరొట్ట పంటలను వేసుకొని భూమిలో కలియదున్నాలన్నారు అప్పుడే భూమికి సారం పడుతుందని ఆ విధంగా నాణ్యమైన పంటలు పండించొచ్చు నని తెలిపారు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త అనూష మాట్లాడుతూ భూమికి అవసరమైన జీవన ఎరువులను అందించి భూసారాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు అంతవరకు రసాయని ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని జీలుగా పచ్చిరొట్ట తదితర పంటలను వేసి కలియదున్ని భూమిని సారవంతం చేసుకోవాలని తెలిపారు రైతులు అనవసరంగా రసాయని గురువుల వాడకాన్ని పెంచుకొని తద్వారా భూమిని నిసారం చేసుకుంటూ ఉన్నారన్నారు భూమిని ఎప్పటికప్పుడు సేకరించి పరీక్షలు చేయించి తగిన విధంగా సేంద్రియ ఎరువులను వాడి భూసారాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏవో శివ నాగ ప్రసాద్ కార్యాలయ విఏఏ ప్రభావతి రైతులు ఉన్నారు

# వైభవంగా ప్రారంభమైన శ్రీసీతారాముల ఉత్సవాలు



**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలోని ఆర్లపడియ గ్రామంలో శుక్రవారం వైభవంగా శ్రీసీతారాముల ఉత్సవాలు ప్రారంభ మైనాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లోకా, వెంకటప్రసాద్ శర్మ ఆలయశుద్ధి, గణపతిపూజ, పుణ్యహఃవాచనం, కలశస్థాపన,మూల, ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు, అభిషేకాలు,అలంకరణలు, పుట్టమన్ను తెచ్చుట, అంకురారోపణ తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం సీతారాముల కళ్యాణ మహో త్సవం,ఆదివారం వసంతోత్సవం, పారుపేట కార్యక్రమాలు జరుగుతాయని నిర్వా హకులు తెలిపారు.

## నాడు-నేడు పనులు త్వరగా పూర్తిచేయాలి

**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మనబడి నాడు–నేడు పనులను పాఠశాలలు పునఃప్రారంభంనాటికి ముందే పూర్తిచేయాలని ఎంపీడీవో డీ.ఈశ్వరమ్మ, ఎంఈవో–2తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. వారు శు క్రవారం స్థానిక స్త్రీ శక్తిభవనంలో నాడు–నేడు పథకం ద్వారా ఎంపిక కాబడిన 25పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. చేపట్టిన పనులు చివరిదశకు చేరుకున్నాయని త్వరగా పూర్తిచేసే లా హెచ్ఎంలు, కమిటీసభ్యులు ప్రత్యేక శ్రద్ధచూపాలన్నారు. పూర్తయిన కాంక్రీట్నులకు క్యూరింగ్ బాగాచేయాలన్నారు. పనులు చివరిదశకుచేరి నిధుల కొరతవుంటే తమ దృష్టికి తేవాలన్నారు. నిధులు మిగిలివున్న పాఠశాలలనుండి నిధులు జమచేస్తామన్నారు. ఈసమా వేశంలో ఏఈ శ్రావణ్ కుమార్ సీఆర్ ఎంటీలు పాల్గొన్నారు.



## కొలతల ప్రకారం పనులు చేపట్టాలి.




**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలో ఉపాధిహామీ పనులకు పచ్చేకూలీలు క్షేత్రసహాయకులు, మేట్లు కేటా యించే కొలతల ప్రకారం పనులుచేసి ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటుకులీనగదు రూ.300 పొందాలని ఏపీవో బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని శకునాల పల్లె గ్రామంలో జరిగిన ఉపాదిపనులను తనిఖీచేశారు. ఈసందర్భంగా కూలీల హాజరు మస్టరు పరిశీలించారు. కూలీలు ఎండలు ఎక్కువగావున్నందున ఉదయం 6గంటకు పనులకుపచ్చి 11గంటల వరకు పనులు చేయాలన్నారు. కూలీలు ఎక్కువ శాతం మంది పనులకు వచ్చేలా క్షేత్రస్థాయి సిబ్బంది చూడాలన్నారు.

## పంచాయితీల్లో క్లోరినేషన్ చేపట్టాలి




**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలోని గ్రామ పంచాయితీల్లో పున్న త్రాగునీటిని సరఫరాచేసే ఓవర్హెడ్ ట్యాంకుల్లో జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టాలని ఈవోపీఆర్డీ ఎన్.మల్లిఖార్జున పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండ లంలోని శకునాలపల్లె, క్రిష్ణంపల్లె పంచాయితీ గ్రామాల్లో జరిగిన క్లోరినేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు,సలహాలు అందించారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటు జరుగుతుందన్నారు. కార్యదర్శులు వారి పరిధిలోని ఓవర్హెడ్ ట్యాంకుల్లో తప్పనిసరిగా క్లోరినేషన్చేయించి ఫొటోలు అప్లోడ్చేయాలన్నారు.

# కావలి నియోజకవర్గం

## మొక్కలు నాటండి కాలుష్యాన్ని నివారించండి.



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం, విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమము నిర్వహించారు.అక్షయ ఉమెన్స్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధినేత గోవాల బాల సైలజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
పర్యావరణ సంరక్షణ కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎం రఘురామయ్య డివైఈవో కావలి, పివి నరసింహ రావ్ ఎంఈఓ 1,ఎం జయమా ఎంఈఓ 2,విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరు మంజుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మరియు బాలికల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఠాగూర్, ఇతరులు పాల్గొన్నారు.

## “పోలీస్ వెల్ఫేర్ డే” నిర్వహించిన ఏఎస్పి సౌజన్య



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్ )** జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య ఆధ్వర్యంలో పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.
%ణూా% పరిపాలన విభాగ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సస్పెండ్ నుండి రిలీవ్, సర్వీసు సంబంధిత సమస్యలు, డిప్యుటేషన్, భద్రత, ఆరోగ్య భద్రత, హౌసింగ్ లోను, అనారోగ్యం కారణంగా బదలాయింపు సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు అర్జీలు స్వీకరించారు.
అదేవిధంగా సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు రావల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకర్ల సురేష్ గెలుపు తథ్యం

## జనసేన పార్టీ మండల అధ్యక్షులు రసూల్

**వరికుంటపాడు మేజర్ న్యూస్.**జూన్ 4వ తేదీన వెలువడుతున్న ఫలితాలలో కాకర్ల సురేష్ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని జనసేన పార్టీ మండల అధ్యక్షులు రసూల్ అన్నారు. శుక్రవారం వింజమూరు పార్టీ కార్యాలయంలో కాకర్ల సురేష్ కలసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు ట్రస్టు ద్వారా వైద్యం అందిస్తూ ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందించడం,యువతీ యువకులకు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు,పెళ్లి కానుకలు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడం, తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకున్నారు జూన్ 4వ తేదీన వెలువడుతున్న ఫలితాలలో



ఉదయగిరినియోజకవర్గంలో కాకర్ల సురేష్ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు.

## గ్రామాలను జల్లెడ పడుతున్న పోలీసులు .



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం అల్లిమడుగు సంగంలో కాటన్ సర్చ్ బిట్రగుంట ఎస్సై బోజ్యా నాయక్ వారి సిబ్బందితో గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జూన్ నెల నాలుగో తేదీన వెలువడు ఎన్నికల ఫలితాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు చర్యలో భాగంగా ఈ కాటన్ సెర్చ్ నిర్వహించారు.సరైన పత్రాలు లేని మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కావలి రూరల్ సిఐ బి. నాగభూషణం అధ్యర్యంలో ఈ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిట్రగుంట, అల్లూరు, దగదర్తి సిబ్బంది పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం



**నెల్లూరు (మేజర్ న్యూస్)** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.టీ రవికుమార్ ను శుక్రవారం ఆర్ %డ% బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్, ఇన్ చార్జ్ జిల్లా జడ్జి కబర్ధి, జిల్లా అదనపు ఎస్పి సౌజన్య, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డి.అర్. డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె .సాంబశివారెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి మలోల , రూరల్ తహశీల్దార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 26+ డిగ్రీల వద్ద ఎసి ను ఉంచండి

## విద్యుత్ బోర్డు నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి సమాచారం.

**వింజమూరు మేజర్ న్యూస్**వేసవికాలం ముందు గృహాలలో వినియోగిస్తున్న ఏ శీను 26 ప్లస్ పైగా ఉంచాలని విద్యుత్ బోర్డ్ వారి సమాచారాన్ని ప్రజలకు అందించారు

**ఏసీ యొక్క సరైన ఉపయోగం:**

వేడి వేసవి ప్రారంభమైనందున మనము ఎయిర్ కండిషనర్లను క్రమం తప్పకుండా ఉపయోగిస్తాము, సరైన పద్ధతిని అనుసరిద్దాం.చాలా మందికి 20-22 డిగ్రీల వద్ద తమ ఎసిలను నడిపే అలవాటు ఉంది మరియు వారు చల్లగా ఉన్నప్పుడు, వారు తమ శరీరాలను దుప్పట్లతో కప్పుతారు. ఇది రెట్టింపు నష్టానికి దారితీస్తుంది.ఎలా అంటేమన శరీర ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్ గా ఉంటుందిశరీరం 23 డిగ్రీల నుండి 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతను సులభంగా తట్టుకోగలదు. దీనిని మానవ శరీర ఉష్ణోగ్రత సహనం అంటారు.గది ఉష్ణోగ్రత తక్కువగా లేదా ఎక్కువగా ఉన్నప్పుడు, తుమ్ము, వణుకు మొదలైన వాటి ద్వారా శరీరం స్పందిస్తుంది.మీరు ఎసిని 19-20-21 డిగ్రీల వద్ద నడుపుతున్నప్పుడు, గది ఉష్ణోగ్రత సాధారణ శరీర ఉష్ణోగ్రత కంటే చాలా తక్కువగా ఉంటుంది మరియు ఇది శరీరంలో అల్పోష్ణస్థితి అని పిలువబడే ప్రక్రియను ప్రారంభిస్తుంది, ఇది రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది, తద్వారా శరీరంలోని కొన్ని భాగాలలో రక్త సరఫరా ఉండదు తగినంత. ఆర్థ్రైటిస్ మొదలైన వాటిలో దీర్ఘకాలిక ప్రతికూలతలు చాలా ఉన్నాయి, ఎసి ఆన్‌లో ఉన్నప్పుడు ఎక్కువ సమయం చెమట ఉండదు, కాబట్టి శరీరంలోని టాక్సిన్స్ బయటకు రావు మరియు దీర్ఘకాలికంగా చర్మ అలెర్జీ లేదా దురద, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల ప్రమాదం ఏర్పడుతుంది.




మీరు తక్కువ ఉష్ణోగ్రతల వద్ద ఎసిని నడుపుతున్నప్పుడు, ఇది కంప్రెసర్ నిరంతరం పూర్తి శక్తితో పనిచేస్తుంది, అది ఫైవ్ స్టార్స్ అయినా, అధిక శక్తిని వినియోగిస్తుంది మరియు ఇది మీ జేబు నుండి డబ్బును వీస్తుంది.
ఎసిని నడపడానికి ఉత్తమ మార్గం ఏమిటనగా26 డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువ 26ంవద్ద ఎసిని ఉంచడం ఎల్లప్పుడూ మంచిది. 28ం డిగ్రీలు ఉత్తమం. దీనికి తక్కువ విద్యుత్ ఖర్చు అవుతుంది మరియు మీ శరీర ఉష్ణోగ్రత కూడా పరిధిలో ఉంటుంది మరియు మీ ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. దీని యొక్క మరొక ప్రయోజనం ఏమిటంటే, ఎసి తక్కువ విద్యుత్తును వినియోగిస్తుంది, మెదడుపై రక్తపోటు కూడా తగ్గుతుంది మరియు పొదుపు చివరికి గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించటానికి సహాయపడుతుంది.
ఎలాగనగా26+ డిగ్రీ మరియు ఇతర 10 లక్షల ఇళ్ళలో ఎసిని నడపడం ద్వారా మీరు రాత్రికి 5 యూనిట్లు ఆదా చేస్తారని అనుకుందాం, అప్పుడు మేము రోజుకు 5 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఆదా చేస్తాము.

**ప్రాంతీయ స్థాయిలో ఈ పొదుపు రోజుకు కోట్ల యూనిట్లు.**

దయచేసి పైన పేర్కొన్న వాటిని పరిశీలించండి మరియు మీ ఏసీ ని 26 డిగ్రీల క్రింద అమలు చేయవద్దు. మీ శరీరం మరియు పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచండి. అని తెలియజేశారు కావున వేసి వినియోగదారులు పై సూత్రాలను పాటిస్తూ ఆరోగ్యాన్ని ఏసీలను కాపాడుకోవాలని సూచించారు

# సర్వేపల్లి నియోజకవర్గం

## కాలుష్యాన్ని నివారించాలంటూ టిడిపి విజ్ఞప్తి. థర్మల్ విద్యుత్ కేంద్రాల అధికారులకు వినతి పత్రాలు అందజేత.

**ముత్తుకూరు, మే 24 (మేజర్ న్యూస్)** ప్రభుత్వ ,ప్రైవేటు థర్మల్ విద్యుత్ కేంద్రాల నుండి వస్తున్న కాలుష్యాన్ని తగ్గించాలంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశ్రమల యాజమాన్యాలను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. శుక్రవారం ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల టిడిపి నాయకులు అధికారులను కలిశారు. బొగ్గు కాలుష్యం వల్ల సమీప గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నివారణ చర్యలు ఎక్కడని నాయకులు ప్రశ్నించారు. ఏపీ జెన్కో ప్రాజెక్ట్ అధికారులతో కాలుష్యంపై మాట్లాడడం జరిగింది. పైనం పురం, నేలటూరు తదితర గ్రామాల ప్రజలు కాలుష్యాన్ని పిలుస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఎంతో మందికి ప్రయోజనం: ఈవోపిఆర్ఆర్డి నారాయణరెడ్డి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన రెండో విడత ఆరోగ్య సురక్ష ఎంతో మందికి ప్రయోజనకరమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఈవోపీఆర్టి నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని కోడూరు బిట్ 1 చెన్నపల్లి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమ పర్యవేక్షణ జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13 సచివాలయాలలో రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. కోడూరు బిట్టు2లో ఈ కార్యక్రమం నిర్వహించాల్సి ఉందన్నారు కోడూరు పిహెచ్సి వైద్యులు కే నరేంద్ర మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష 2కు స్పందన లభించినట్లు తెలిపారు కంటి వెలుగు ద్వారా చికిత్సలు అందించి ఉచితంగా కళ్లద్దాలు అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలోపీడియాట్రిస్ట్ పి జైపాల్ రెడ్డి, జనరల్ మెడిసిన్ జె సాయి వైష్ణవి, కంటి వైద్యులు పి గోపి, సిహెచ్ఓ ఏవి రమేష్,హెల్త్ ఎడ్యుకేటర్ అహ్మద్, సూపర్వైజర్ సిహెచ్ సంతోష్ కుమార్, ఏఎన్ఎం హైమావతి, %మీూన్రూ% అరుణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు జూనియర్ సహాయకులు రవిచంద్ర ఆశా వర్కర్లు ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన కేఎన్ బాలాజీ



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా చిత్తూరు జిల్లాలోని పెద్దతిమ్మ సముద్రం మండలం నుండి బాలాజీబాధ్యతలు స్వీకరించారు. 24-05-2024 శుక్రవారం ఆయన తన చాంబర్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

# విఘ్నేశ్వర కాలనీలో కార్డన్ సెర్చ్..







## పొదలకూరు సీ.ఐ రాం బాబు..

**పొదలకూరు మేజర్ న్యూస్..**నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం బాబు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని విఘ్నేశ్వర కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీ.ఐ.రాం బాబు మాట్లాడుతూ యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెట్రోల్ బంకుల్లో బాటిళు ్ళ,క్యాన్లలలో పెట్రోల్ అమ్మకూడదన్నారు.అలాగే టపాసులను స్టాక్ చేయడము విక్రయించడం చేయరాదన్నారు. ర్యాలీలు నిర్వహించడం గుంపులు గుంపులుగా ఉండడం నిషిద్ధమన్నారు. ఎలక్షన్ కోడ్ పూర్తయ్యేంతవరకు కార్డన్ సెర్చ్ కొనసాగుతుందన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకో వాలని సూచించారు.సరైన పత్రాలు లేని 09 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనుబోలు ఎస్సై అజయ్ పొదలకూరు, మనుబోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వాసిలిలో భవనాలన్నీ పునాదులకే పరిమితం

**-భవనాలు కూల్చినా, కలప అన్యాక్రాంతమైనా చర్చలుశూన్యం**

**-చెరువులో చేపలు స్వాహా**

**-రాజ్యాంగేతరశక్తిదే ఇష్టారాజ్యం**

**-చోద్యం చూస్తున్న యంత్రాంగం**



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు మండలం వాసిలిలో ఎన్నితప్పిదాలున్నా, ఫిర్యాదులు చేస్తున్నా, పత్రికలు ఘోషిస్తున్నా అధికారులు మాత్రం విచారణలు జరుపుతున్నారే కానీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఆ గ్రామంలో అధికారులకెందుకింత ఉదాసీనత అనేది అర్థం కావడం లేదని పలువురు గ్రామస్థులే వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్ని తప్పిదాలున్నా, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నా యంత్రాంగం చోద్యం చూస్తోంది. ప్రజాప్రతినిధుల వత్తిడితోనే అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఆగ్రామంలో పాఠశాల,పంచాయతీకార్యాలయ, పాలకేంద్ర భవనాలు ధ్వంసం చేసినా, వాటిలో కలపను అన్యాక్రాంతంచేసినా, అందుకు ఎలాంటి అనుమతులు లేకున్నా, ఈభవనాలనుండి తొలగించిన శకలాలను ఎఫ్డిఆర్ నిధులతో వేసే రోడ్డుకు తోలినా ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. సమీపంలోని వెంకట్రావుపల్లి, నరసాపురం సమీపంనుండి వందలాది ట్రాక్టర్ల మట్టిని ఎలాంటి అనుమతిలేకుండా తరలించినా, సచివాలయం, ఆర్బికె కార్యాలయాల భవనాల పనులు మూడేళ్ళ క్రితం చేపట్టి పునాదులకే పరిమితం చేసినా, ఆభవనాలకు సంబంధించి సిమెంటును అన్యాక్రాంతం చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ఇదిలా ఉండగా గత ఏడాది ఆగ్రామ చెరువులో దాదాపు 10లక్షల రూపాయల విలువగల చేపలను అక్రమంగా పట్టించి సొమ్ముచేసుకున్నా కూడా ఎవరికీ పట్టలేదు. ఆగ్రామ సర్పంచ్ వైసిపి కాగా ఆమెను దూరంచేస్తూ అదే పార్టీకి చెందిన ఓ వైసిపి నాయకుడు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తూ ఈభవనాలను కూల్చినా, కొత్తభవనాలు పునాదులకే పరిమితం చేసినా, చేపలను కొల్లగొట్టినా, అధికారులు చూసీచూడనట్లుగా మౌనందాల్చడం, ఏదేని పత్రికల్లో ఈఅంశాలు ప్రచురితమైనపుడు తూతూమంత్రంగా విచారణలు జరపడమే తప్ప ఎలాంటి చర్యలు లేనేలేవు. దాంతోపాటు ఆగ్రామ ఉన్నత పాఠశాలకు 3గదులు దాదాపు 90లక్షల రూపాయలతో మంజూరుకాగా హైస్కూల్లో పనులు ప్రారంభించిన రెండవరోజే ఆ నాయకుడు నిలిపివేసి గ్రామంలో భవనాలు తొలగించబడిన ప్రాథమిక పాఠశాల ఆవరణలో భవనాల నిర్మాణానికి పనులు ప్రారంభించి అక్కడ కూడా పునాదులకే పరిమితం చేశారు. జాతీయరహదారిపై వాసిలి బస్టాండు వద్ద హైస్కూలు ఉండగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద తరగతి భవనాలు నిర్మించడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానించినా పట్టుబట్టి పనులు ప్రారంభించి సచివాలయం, ఆర్బికెల్లాగే పునాదులకే పరిమితం చేశారు. గ్రామంలో సచివాలయం మాత్రం నాలుగేళ్ళుగా ఒక అద్దె భవనంలో నిర్వహిస్తుండగా నెలకు 3వేల రూపాయల అద్దె చెల్లిస్తుండగా ఏడాదికి 36వేలు, ఇప్పటివరకు 1,50,000రూపాయలు చెల్లించారు. కొత్త భవనాలు పునాదులవరకే ఉండడంతో అవి ఎప్పటికి పూర్తవుతాయో, ఈ అద్దె ఇంకెన్నాళ్ళు చెల్లించాలో అంటూ గ్రామస్థులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆగ్రామ దళిత మహిళా సర్పంచ్కు ఆనేతకానీ, అధికారులుకానీ, సిబ్బందికానీ సహకరించేపరిస్థితి లేదని, తన సంతకాలు ఫోర్జరి చేశారని, కొన్నిదపాలు ప్రోటోకాల్ పాటించలేదని ఆమె పలుదపాలు జిల్లా,మండల అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేనందున పార్టీ కార్యక్రమాలకు గత కొంతకాలంగా దూరంగా ఉంటూ ఏదో కార్యాలయానికి వెళుతూ ఆమె చేసిన పనులకు కూడా నిధులు రాకుండా ఆనేత అడ్డుపడుతున్నా ఏమీచేయలేక, ఎవరిసహకారం లేక లోలోన మదనపడుతూ ఉంది. పునాదులకే పరిమితమైన భవనాలకు సంబంధించి సిమెంటు ముందుగానే తీసుకొని అన్యాక్రాంతం చేశారని, దాదాపు 20లక్షల రూపాయల నిధులు కూడా పొందారని చెబుతున్నారు. ఈ ఆరోపణలు, సర్పంచ్కు సహాయనిరాకరణ , అనుమతిలేకుండా భవనాల కూల్చివేత, కలప అన్యాక్రాంతం, చేపలు కొల్లగొట్టడం తదితరాల గురించి ఆయా సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకెళితే విచారణ జరుపుతాం, చర్యలు తీసుకుంటాం అంటారేకానీ అలాంటి పరిస్థితే కానరావడం లేదు. కొన్నిదపాలు విసిగిపోయిన దళితమహిళా సర్పంచ్ అసలు తనకు ఈ సర్పంచ్ పదవి అవసరమా అన్పిస్తుందని, సిబ్బంది కూడా తనను ఖాతరుచేయడంలేదని, దళితసర్పంచ్ననే చులకనగా లెక్కచేయడం లేదని బాధపడడంతోపాటు జిల్లాకలెక్టరుకు కూడా స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. విచారించాలని కలెక్టర్ స్థానిక ఇవోపిఆర్డికి పంపగా ఇంకేముంది యధారాజాతధాప్రజ అన్నచందంగా మూలనబడింది. భవనాల నిర్మాణాలంటూ దాదాపు 2వేల బస్తాల సిమెంటు ప్రభుత్వం సరఫరాచేయగా అందులో పెద్దమొత్తంలో సిమెంటును అన్యాక్రాంతం చేశారని, కొంత సిమెంటు గడ్డకట్టేంతవరకు వినియోగించలేదని గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తగా సంబంధిత అధికారులు విచారణ జరిపారని, ఎలాంటి చర్యలు లేవని గ్రామస్థులు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈవిషయమై మేజర్న్యూస్ పదేపదే అధికారుల దృష్టికి తెచ్చినా కుంటిసాకులతో దాటవేశారు. ఆరోపణలు వచ్చినపుడు తూతూమంత్రంగా విచారణలు జరపడమేతప్ప ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఉన్నతాధికారులు కూడా ఎందుకు ఉదాసీనంగా ఉంటున్నారో అని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# సాగర చెరువు ఆయకట్టుకు కేతామన్నేరే దిక్కు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** సోమశిల జలాశయంలో నీటి నిల్వ అట్టడుగుకు దిగజారిన విషయం విధితమే. పెన్నా డెల్టా తో పాటు ఉత్తర,దక్షిణ కాలువల ఆయకట్టు సాగు కు ప్రాజెక్టు నుంచి భవిష్యత్తులో నీటి పంపిణీ చేపట్టలేని పరిస్థితి ఉంది. అయితే వివిధ వరద కాలువల ద్వారా వరద జలాల తో చెరువులను నింపుకొా నే అవకాశం మాత్రమే ఉంది. అలాంటి అవకాశం ఉన్న ఓ వరద కాలువే కేతా మన్నేరు కాలువ. మర్రిపాడు మండలంలో మొదలయ్యే ఈ వరద కాలువ అనంతసాగరం మండలంలోని ఎగువపల్లి, గుడి గుంట, చిలకల మర్రి సమీపంగా 12.7 కిలోమీటర్లు ప్రవహించి అనంతసాగరం చెరువులో కలుస్తుంది. సోమశిల ఉత్తర కాలువ ద్వారా అనంతసాగరం చెరువుకు నీటి పంపిణీ జరగక ముందు నుంచి సాగర ఆయకట్టుకు జీవనాధారంగా ఉంటూ వచ్చింది. ప్రస్తుతం సోమశిల జలాశయంలో నీటి ఎద్దడి నెలకొని ఉన్న నేపథ్యంలో మరలా ఈ కాలవే సాగరం చెరువుకు కీలక ఆధారం కానుంది.అనంతసాగరం చెరువులో నీటి నిల్వ సామర్థ్యం 0.7 టీఎంసీలు. ఆయకట్టు 12 గ్రామాలకు సంబంధించి అధికారికంగా ఐదువేల ఎకరాలు కాగా,అనధికారికంగా 7వేల ఎకరాల వరకు ఉంటుంది. అటువంటి చెరువుకు ఇటువంటి కరువు పరిస్థితుల్లోనూ ఈ కాలువే భవిష్యత్తులో దిక్కు మొక్కూగా ఉంది. అలాంటి కీలక కాలువ నేడు దట్టమైన జమ్ముతో నిండుకొని సాగునీరు ముందుకు సాగలేని దుస్థితి. అనంతసాగరం మండలంలో నేడు అన్ని పంట కాలువలు వరద కాలువల్లో జాతీయ ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. మినగల్లు వద్ద గల కొమ్మలేరు వాగులో జమ్మును గత వారం రోజులుగా ఉపాధి కూలీల సిబ్బంది తొలగిస్తూ ఉన్నారు. ఆ తరహా ఉపాధి పనులను చేపట్టి దుర్భర కాలువ పరిస్థితుల స్థితిగతులను రూపురేఖలను మార్చాలని రైతాంగం సర్వత్ర కోరుతోంది.

## వినూత్నమైన ఆలోచనతో చెత్త పాయింట్ కు చెక్

## - చలివేంద్రం ఏర్పాటును అభినందించిన ఆరోగ్య శాఖాధికారి



– **నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నడుపుతున్న చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలన్న బాధ్యతను ప్రజలందరూ గుర్తించాలనీ, అయినప్పటికీ కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్నారని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ ప్రకటించారు. స్థానిక చిన్న బజారులోని ఫ్రూట్ మార్కెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని డాక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేసిన ప్రాంతంలో గతం నుంచి స్థానికులు వ్యర్థాలు వేస్తూ, పరిసరాలను అపరిశుభ్రం చేయడంపై పలు సందర్భాల్లో చర్యలు తీసుకున్నామని, అయినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకలేదని తెలిపారు. స్థానిక సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు అశోక్, జిలానీలు వినూత్నంగా ఆలోచించి పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి, ప్రజలకు, స్థానిక దుకాణదారులకు వేసవి తాపాన్ని తీర్చేలా మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారని వెల్లడించారు. పారిశుధ్య నిర్వహణలో అపరిష్కృతంగా ఉన్న సమస్యకు వినూత్నమైన పరిష్కారం అందించిన కార్యదర్శుల కృషి అభినందనీయమని డాక్టర్ ప్రశంసించారు. స్థానికులు ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా బాధ్యతగా మెలగాలని డాక్టర్ సూచించారు.
అనంతరం స్థానిక 47 వ డివిజన్ సంతపేట గుప్తా పార్కు సమీపంలో జరుగుతున్న డ్రైను కాలువల పూడికతీత స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని డాక్టర్ పర్యవేక్షించారు.

## స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలకు అంతరాయరహిత నిరంతర విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు చేపట్టాం - జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్.



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్):** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కేంద్రమైన ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ , దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు సూచనల మేరకు స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలకు అంతరాయరహిత నిరంతర విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు తీసుకున్నామని జూన్ 4వ తారీఖు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఇప్పటికే మూడు షిఫ్ట్ లలో సిబ్బంది 24 గంటలు పని చేస్తూ ఉన్నారని అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి వ్యక్తి ని ప్రతిరోజు డ్యూటీలో ఉంచడం జరిగిందని తెలిపారు.
జూన్ 4వ తారీఖున మా సిబ్బందిని పూర్తిస్థాయిలో ఇక్కడే ఉంచుతున్నాము అని ఎటువంటి చిన్న సమస్యరాకుండ తగిన ఏర్పాట్లకు అని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కౌంటింగ్ రోజు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ను, ఆరు మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ లను ఇక్కడే డ్యూటీ లో ఉంచుతున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు కూడ ఎన్నికల ఫలితాలను టి.వి.లలో వీక్షించేందుకు నిరంతర విద్యుత్ ను అందించాలని అన్ని డివిజన్ ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.
కౌంటింగ్ కేంద్రం వద్ద ఉన్న కనుపర్తిపాడు సబ్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగింది. సబ్ స్టేషన్ లో లాగ్ బుక్ , పలు రిజిస్టర్ లను పరిశీలించారు.

## శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి హుండీ లెక్కింపు.

**నెల్లూరు కల్చరల్ (మేజర్ న్యూస్):**శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం నాడు బ్రహ్మోత్సవాల సందర్భంగా హుండీలు ద్వారా రూ 7,43,769 అక్షరములా ఏడు లక్షల నలభై మూడు వేల ఏడు వందల అరవై తొమ్మిది తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చింది అని తెలియచేసారు.పర్యవేక్షణ అధికారిగా వవ్వేరు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి వరప్రసాద్ పాల్గొనగా , ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణాధికారి వి గిరికృష్ణ , నవాబ్ పేట గ్రూప్ టెంపుల్స్



కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు , అర్చక సిబ్బంది ,ఆలయ సిబ్బంది ,రిటైర్డ్ బ్యాంక్ సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు:




**నెల్లూరు ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్):**ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ మొదటి సంవత్సరం (తెలుగు, సంస్కృతం, హిందీ,) పరీక్షలు ఉదయం ప్రశాంతంగా జరిగినవి. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 5615 మందికి గాను 5313 మంది విద్యార్థులు హాజరైనారు. 302 మంది విద్యార్థులు హాజరు కాలేదు. అలాగే ఒకేషనల్ విద్యార్థులు 149 మందికి గాను 126 మంది విద్యార్థులు హాజరైనారు 23 మంది విద్యార్థులు హాజరు కాలేదు.
మధ్యాహ్నం రెండవ సంవత్సరం (తెలుగు, సంస్కృతం, హిందీ) పరీక్షలు ప్రశాంతంగా జరిగినవి. ఈ పరీక్షలకు రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు 640 మందికి గాను 583 మంది విద్యార్థులు హాజరైనారు. 57 మంది విద్యార్థులు హాజరు కాలేదు.అలాగే ఒకేషనల్ విద్యార్థులు 160 మందికి గాను 142 మంది విద్యార్థులు హాజరైనారు.18 మంది విద్యార్థులు హాజరు కాలేదు.
పరీక్షా కేంద్రాలను ఉదయం, మధ్యాహ్నం కలిపి ఆర్ ఐ ఓ, డి వి ఈ, డిఇసి, స్క్వాడ్స్ ,మొత్తం 37 కేంద్రాలను విజిట్ చేయడం జరిగింది.

# జిల్లాలో విస్తృతంగా కార్డన్ సర్చ్



## - 38 బైకులు స్వాధీనం

## -యస్.పి ఆరీఫ్ హఫీజ్

**నెల్లూరు క్రైం ( మేజర్ న్యూస్)**జిల్లా లోని నెల్లూరు నగరంతో పాటు పలు మండలాల్లో ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు విస్తృతంగా కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ సర్చ్ లో భారీ ఎత్తున బైకులు ,ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ
శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ నిర్వహించినట్లు చెప్పారు.
నగరంలోని దర్గామిట్ట, ఇందుకూరుపేట, సంగం, వింజమూరు, మత్తుకూరు, ఉదయగిరి, దుత్తలూరు, కావలి 2 టౌన్, కావలి రూరల్, కొండాపురం, గుడ్లూరు పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించామని, సరైన పత్రాలు లేని 38 బైకులు, ఆటోలను స్వాధీన పరుచుకున్నామన్నారు.
ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ తనిఖీలలో దర్గా మిట్ట సీఐ అల్తాఫ్ హుస్సేన్, పలువురు సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.